దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన-2026 ప్రారంభం

రేపటి శాస్త్రవేత్తలను తీర్చిదిద్దే వేదిక : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

విశ్వంభర, సంగారెడ్డి:

నేటి విద్యార్థులు తమ శాస్త్రీయ ఆవిష్కరణలు, సృజనాత్మక ఆలోచనలతో భవిష్యత్‌లో దేశ అభివృద్ధికి దోహదపడే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. రామచంద్రపురం మండలం కొల్లూరు గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన--2026 ను శనివారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టీజీఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి, ఎస్సీఈఆర్?టీ డైరెక్టర్ రమేష్, విఐటిఎం డైరెక్టర్ సాదు భాస్కర్, విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ తరహా వైజ్ఞానిక ప్రదర్శనలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థులు తమ రాష్ట్రాలకు ప్రతినిధ్యం వహిస్తూ పాల్గొనడం గర్వకారణమన్నారు.ప్రతి విద్యార్థి తన విజ్ఞానం, ఆలోచనలతో దేశ భవిష్యత్తును నిర్మించే ప్రతినిధిగా ఎదగాలని ఆకాంక్షించారు. సైన్స్ ఫెయిర్?లో విద్యార్థులు ప్రదర్శిస్తున్న శాస్త్రీయ ప్రయోగాలు వారి సృజనాత్మకతకు నిదర్శనమని తెలిపారు. నేటి పిల్లలు ప్రశ్నించే మనస్తత్వంతో శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు.భారతదేశ అభివృద్ధిలో శాస్త్రీయ ఆవిష్కరణల పాత్ర అత్యంత కీలకమని, భవిష్యత్ భారత్ శాస్త్రసాంకేతికత ఆధారం గా ముందుకు సాగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'తెలంగాణ రైజింగ్--2047' విజన్‌లో శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్య మని తెలిపారు.అనుభవాత్మక విద్య ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని, ఈ విధానం పాఠశాలలకే కాకుండా పాలిటెక్నిక్ కళాశాలలు, ఐటీఐలు, అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ల వరకు విస్తరించాలని సూచించారు. ఈ తరహా సైన్స్ ఫెయిర్లు విద్యార్థుల్లో నేర్చుకునే తపనను మరింత పెంపొందిస్తాయని అన్నారు.ఈ సందర్భంగా టీజీఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు వైజ్ఞానికంగా ముందంజలో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యా సౌకర్యాలు అందిస్తున్నట్లు తెలిపారు. దేశ అభివృద్ధికి సాంకేతికతే వెన్నుదన్నుగా నిలుస్తుందని, విద్యార్థులు శాస్త్రీయ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని అలాగే 24 ఎన్‌జీఓల సైన్స్ స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 400 మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొంటుండగా, ప్రతిరోజూ సుమారు 4 వేల మంది పాఠశాల విద్యార్థులు ఈ ప్రదర్శనను వీక్షించేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.అంతకుముందు వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, కార్పొరేటర్ పుష్ప నగేష్, అడిషనల్ కలెక్టర్ పాండు, గాడియం స్కూల్ ప్రిన్సిపల్ కీర్తి రెడ్డి, సీఈఓ రామకృష్ణారెడ్డి, విద్యాశాఖ ఆర్జేడీలు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, జ్యూరీ సభ్యులు, డీఈఓ వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, గైడ్ టీచర్లు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ ప్రజల రుణం తీర్చుకోవడం నా లక్ష్యం

విశ్వంభర, మహేశ్వరం : వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మహేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలోని 11 వ వార్డులో తన సొంత నిధులతో నూతన బోరు వేయించిన మహేశ్వరం గ్రామ సర్పం చ్ మునగపాటి నవీన్ ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నన్ను సర్పంచ్ గా గెలిపించిన మహేశ్వరం గ్రామ ప్రజల రుణం తీర్చుకోవడానికి గత కొన్ని రోజులుగా గ్రామంలో పర్యటిస్తున్నానని సమస్యల వివరాలు ప్రజలను అడిగి తెలుసుకుంటున్నానని గ్రామంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తానని, అదే క్రమంలో 11 వ వార్డులో మంచి నీటి ఎద్దడిని గమనించానని ఈ సమస్యను అధిగమించడానికే అతి త్వరలోనే బోరు వెయిస్తున్నా మాట ఇవ్వడం సోమవారం రోజు బోర్ వేయించడం జరిగింది. అదేవిదంగా గ్రామంలో పాలక వర్గంతో కలిసి 11,12,13 వార్డులు పర్యటించామని గ్రామంలో ఎక్కడ ఏ సమస్యలు ఉన్నా గ్రామ పంచాయతీ టోల్ ఫ్రీ నంబరు .9000881020 కు ఫోన్ చేస్తే స్వల్ప వ్యవధిలో నే సమస్య పరిష్కరానికి కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలోబిఆరచవతీతీచస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చెంద్రయ్య ముదిరాజ్ , పోతర్ల అంబయ్య యాదవ్. సెక్రెటరీ సుజాత. ఉప సర్పంచ్ జొరల రమేష్. వార్డు సభ్యులు టీంగిరికారి బేబీ మక్కజి. పోల్కం సునీత మహేందర్. అవులకాడి కిష్టమ్మ.స్వర్ణగంటి సంజీవ, కాడమోని స్వాతి ప్రభాకర్. వత్తుల షాలిని. గదగూటి శ్రీశైలం. కాకి పరమేష్.ఆకుల వీరబాబు. సున్నం స్వప్న కృష్ణ. రుకేశ్, అవులకాడి శ్రీశైలం. జూటపత్ హన్మంతు.గ్రామ శాఖ అధ్యక్షుడు డి కృష్ణా యాదవ్. సురేష్. శ్రీశైలం. హైమత్, ప్రభాకర్. రాజు. సిద్దు. శ్రీశైలం, మోతిలాల్.మహేశ్ బాబు బిఆరచవతీతీచస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

విశ్వంభర,పరిగి: మండల పరిధిలోని యాబాజిగూడ సర్పంచ్ కంకరి యాదమ్మ నరసింహులు ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమక్షంలోకాంగ్రెస్‌పార్టీలో చేరారు. వారితో పాటు ఉప సర్పంచ్,వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..పరిగి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సమగ్రంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు.గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని కోరారు. కంకరి యాదమ్మ నర్సింలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోచేరుతున్నామని, గ్రామాభివృద్ధి కాంగ్రెస్ పార్టితోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుల్లయ్య, రాజు, రాములు, నర్సింలు, పాల్గొన్నారు.

వీ3 న్యూస్, విశ్వంభర కేలండర్ ఆవిష్కరణ

విశ్వంభర,మహబూబాబాద్:

జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ (జిల్లా ఎస్పీ) డాక్టర్ శబరిస్ వి3 న్యూస్,విశ్వంబర తెలుగు దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ముందుగా వి త్రీ న్యూస్ ఛానల్ , మరియు విశ్వంభర తెలుగు దినపత్రిక యాజమాన్యానికి , మహ బూబాబాద్ జిల్లా లో పనిచేస్తున్న వీ3 న్యూస్ ఛానల్ , విశ్వంబర తెలుగు దినపత్రిక రిపోర్టర్లకు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ఎస్పి మీడియాతో మాట్లా డుతూ జ3 న్యూస్ యాజమాన్యం , ఈ ఛానల్ లో పని చేస్తున్న రిపోర్టర్లు ఎప్పటికప్పుడు అధికారులకి , ప్రజాప్రతినిధులకి , ప్రజల కి , అందుబాటులో ఉండి వార్తలు సేకరిస్తూ ఉండాలని, అంతేకాకుండా మంచి పేరు తెచ్చుకోవాలని ఎస్పీ కోరారు . ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా విశ్వంభర తెలుగు దినపత్రిక మరియు వి3 న్యూస్ ఛానల్, విశ్వంబర తెలుగు దినపత్రిక రిపోర్టర్లు , టి యు డబ్ల్యూ జేఐ జేయు జిల్లా నాయకులు పాల్గొన్నారు .

అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

విశ్వంభర, నిజామాబాద్:

నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలోని ఖానాపూర్,కాలూర్, సారంగా పూర్ డివిజన్లో మొత్తం రూ. 5.69 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతి రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఖానాపూర్ డివిజన్?లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి పనులకు రూ.1 కోటి నిధులు,కాలూర్ లో మరో రూ.3.69 కోటి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.ఖానాపూర్,కాలూర్ లో జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖానాపూర్,కాలూర్ డివిజన్ అభివృద్ధికి ప్రభుత్వం కటుబడి ఉందన్నారు. గత ప్రభుత్వ కాలంలో పట్టించుకోని ఖానాపూర్,కాలూర్ ను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే ఖానాపూర్ కి రూ.442 కోట్ల నిధులు మంజూరు చేసి పనులు చేశామని గుర్తు చేశారు.కాలూర్ కి రూ.673.73 కోట్ల నిధులు మంజూరు చేసి పనులు చేశామని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు.సారంగాపూర్ గ్రామానికి మాత్రమే ఇప్పటి వరకు 387.06 కోట్ల అభివృద్ధి పనులు చేశామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అద్దె బస్సులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత రేషన్ కార్డు--సన్న బియ్యం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా బోనస్‌వంటి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరుతున్నాయని వివరిం చారు.ఖానాపూర్, కాలూర్ లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఇప్పటి వరకు రూ.11.88 కోట్ల నిధులతో వివిధ పనులు చేపట్టామని, తాజా శంకుస్థాపనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఖానాపూర్, కాలూర్ ప్రాంత అభివృద్ధే తన లక్ష్యమని తెలిపారు.త్వరలో జరిగే నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.కాలూర్ లో తన సొంత సిడిపి నిధులతో రూ.10 లక్షలతో మహిళా భవనం, చేపడతామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు ఇచ్చారని, గుజరాత్ మోడీ దేశాన్ని అమ్ముకుంటున్నాడని విమర్శించారు. ఎయిర్ పోర్టులు, రైల్వే స్టేషన్లు, రోడ్లు, టోల్ గేట్లును ఆదాని, అంబానికి బిజెపి వాళ్లు అమ్ముకుంటున్నారని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. త్వరలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఉన్నాయని బిఆర్ఎస్ బిజెపి ఒకటై రాముడు అక్షింతలు తీసుకువచ్చి ఓట్లు అడుగుతారని అన్నారు. బి ఆరచవతీతీచస్ బిజెపిని నమ్మి ఓట్లు వేస్తే నిజామాబాద్ కార్పొరేషన్ అభివృద్ధి చెందదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేయవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడీల రాములు,గంగా నర్సయ్య,అగ్గు భోజన్న, యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్,ఖానాపూర్ డివిజన్ అధ్యక్షులు రాజేందర్,ఎ ఎం సి డైరెక్టర్ లు రాజలింగం, భాగరెడ్డి, గంగారెడ్డి,నరేందర్,శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హనుమండ్లు, మునిపల్లి సాయిరెడ్డి, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశ్వంభర, రామన్నపేట:

యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని, రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ నివాస గృహంలో మండల భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుల సమక్షంలో ప్రజాపక్షం జాతీయ దినపత్రిక 2026వ సంవత్సర నూతన క్యాలెండర్ ను సర్పంచ్ గరిక సత్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అటు ప్రభుత్వాలకు, ఇటు ప్రజలకు మధ్య వారధిగా ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వాలకు తెలియజేయడంలో ప్రజాపక్షం ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, ప్రజాపక్షం దినపత్రిక మండల రిపోర్ట్ సంగిశెట్టి పాండు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కళ్లెం రామచంద్రు, నాయకులు ఎర్ర రమేష్, పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివరాత్రి సమ్మయ్య, రైతు సంఘం అధ్యక్షులు ఊట్కూరి కృష్ణ, ఏనూతుల రమేష్, ఊట్కూరి భగవంత, బాలగోని మల్లయ్య, గంగాపురం యాదయ్య పాల్గొన్నారు.

ప్రజావాణికి 33 ఫిర్యాదులు

విశ్వంభర, నిజామాబాద్:

నిజామాబాద్ జిల్లా ప్రజావాణి ఫిర్యాదులు సేకరించిన సిపి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలను సేకరించారు పరిష్కరించావలసిందిగా అధికారులను పలు సూచనలు చేశారు ఫిర్యాదులను సేకరించి తక్షణమే పరిష్కారం సంబంధిత పోలీస్ స్టేషన్ లకు ఎస్హెచ్ఓలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు ప్రజలు నిర్ణయం మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఇలాంటి ఫైరవులు లేకుండా స్వచ్ఛందంగా పోలీసులు సేవలు వినియోగించుకుంటూ వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించేలా పోలీసులు ప్రజలకు మరింత దగ్గర అయ్యేలా శాంతిభద్రత పరిరక్షిస్తూ ముందు సాగడమే జిల్లా పోలీసు లక్ష్యమే అని చైతన్య అన్నారు ఫిర్యాదుదారులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరించబడతాయని అన్నారు వివిధ ఫిర్యాదులకు సంబంధించి 33 ఫిర్యాదుల సేకరించినట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు.

ప్రజల సేవలో సర్పంచులు మమేకం కావాలి

విశ్వంభర, నిజామాబాద్:

ఇందల్వాయి మండలంలో నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచులు గ్రామీణ స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చే విధంగా కృషి చేయాలని ఇందల్వాయిఎంపీడీవో అనంతరావు సూచించారు, ప్రజల సేవలో సర్పంచ్లు మమేకం అయినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆయన ఆశ భావాన్ని వ్యక్తం చేశారు.ప్రజలకు సేవ చేసే భాగ్యం నూతనంగా ఎన్నికైన సర్పంచులకు దక్కడం ఎంతో గర్వంగా ఉందని, ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు, నూతనంగా నియమితులైన సర్పంచులు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తాసిల్దార్ వెంకట్రావు సూచించారు, ప్రతి ఒక్కరూ ప్రజా సేవకు అంకితం కావాలన్నారు, నేటి సర్పంచులే రేపటి ఎమ్మెల్యేలు మంత్రులు ముఖ్య మంత్రులు కావచ్చని జోష్యం చెప్పారు, అనంతరం ఆటవి రేంజ్ అధికారి రవి మోహన్ బట్ మాట్లాడుతూ అటవీ భూములు అన్య క్రాంతం కాకుండా నూతన సర్పంచులు ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు, ఆటకు సంపద ప్రతి ఒక్కరి సంపదగా ప్రజలు భావించాలన్నారు. అప్పుడే గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటాయని వర్షాలు సమృద్ధిగా పడతాయని ఆటో అధికారి రవి మోహన్ బట్ పేర్కొన్నారు, నూతనంగా గెలిచినటువంటి సర్పంచ్లకు ఈ సందర్భంగా ఘన స్వాగతం పలికిన అనంతరం, అందరికీ మండల అభివృద్ధి అధికారి అనంతరావు, తాసిల్దార్ వెంకట్రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు, అనంతరం సర్పంచ్ల ఫోరం ఆధ్వర్యంలో అధికారులకు ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సుదర్శన్ నాయక్, సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి రోహిత్ గౌడ్, సుజాత శ్రీనివాస్ సంగీత దిలీప్, సుజాత శేఖర్, లోకని గంగమణి గంగారాం, ఆరిటి రఘు, శిరీష మైపాల్ నాయక్, పాల్తే రాజు, లావుడియా గంగాధర్ నాయక్, పాటు ఉపసర్పంచ్లు, పంచాయితీ కార్యదర్శులు, ఏపీఎం సునీత, మిషన్ భగీరథ ఏఈ దీప్ చాంద్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ

విశ్వంభర,పరిగి:

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.23 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కు లను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అధికారులు, స్థానిక నాయకులు,ప్రజాప్రతి నిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మో హన్ రెడ్డి మాట్లాడుతూ... తెలం గాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డలు అన్నీ మహిళల పేరుమీదనే ఇస్తున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారునికి నెలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నామని, పేదల కడుపునిండా భోజనం పెట్టాలనే ఉద్దేశంతోనే ఈ పథకాన్ని ప్రారంభించామని అన్నారు. ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు ,ప్రభుత్వం చల్లగా ఉంటుంది అని అందుకే ప్రతి పథకంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, ముఖ్యంగా మహిళల సాధికారతకు పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. పరిగి మునిసిపాలిటీ పరిధిలోని 2వ వార్డు మల్లెమోని గూడలో ప్రజలకు తాగునీటి వసతి కల్పించేందుకు నూతన బోరు వేయించారు. ఖాన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరు మోటర్‌ను ప్రారంభించి ప్రజలకు నీటి సరఫరా అందుబాటులోకి తీసుకొ చ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, ఎమ్మార్వో వెంకటేశ్వరి, డిసిసి ఉపాధ్యక్షులు లాలు కృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గానేమోని శ్రీనివాస్, ఎస్టి సెల్ అధ్యక్షులు తౌరియా నాయక్, కాంగ్రెస్ నాయకులు సర్వర్, మాణిక్యం, ఆంజనేయులు, కుడుముల యాదయ్య, చిన్న నరసిం హులు, అక్బర్, కుడుముల వెంకటేష్, రాజ పుల్లారెడ్డి, శ్రీనివాస్, మల్లేష్, మహిళలు, పాల్గొన్నారు.

రోడ్డు భద్రత అవగాహనా కార్యక్రమం

విశ్వంభర, రామన్నపేట:

యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల పరిధిలోని ట్రావెల్స్ యజమానులకు,వాహనదారులకు రామన్నపేట మండల కేంద్రంలో రోడ్డు భద్రత గురించి అవగాహనా కార్యక్రమం ను రామన్నపేట సి.ఐ, మండల ఎస్సై నాగరాజు ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ అవగాహనా కార్యక్రమంలో ప్రజలు రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు సీటు బెల్ట్ ధరించాలని, తప్పకుండ హెల్మెట్ ధరించి ఉండాలని, అదేవిదం గా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సి, ఇన్సురెన్స్ తదితర దృవపత్రాలు తప్పకుండా ఉండాలని ప్రజలకు తెలియజేసినారు. మొబైల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం త్రాగి వాహనాలను నడప కూడదని తెలియజేసినారు. రోడ్డు ప్రమాదం వలన ఎంతో మంది వికలాంగులుగా మారి ప్రాణాలు కోల్పోయారని, కావున రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రయాణాలు చేయాలని తెలియజేసినారు.

రూ.22.75 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశ్వంభర, ముషీరాబాదు:

ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత, జీవన నాణ్యతే అభివృద్ధి విధానానికి పునాది అని ముషీరాబాదు ఎమ్మెల్యే ముఠా గోపాల్ స్పష్టం చేశారు. పారిశుద్ధ్యంతోనే వ్యాధులు దూరమవుతాయని, డ్రైనేజ్ వంటి మౌలిక వసతులు ప్రజా సంక్షేమానికి బలమైన బాట వేస్తాయని ఆయన అన్నారు. హైదరాబాదు ముషీరాబాదు ప్రాంతంలో సోమవారం ఉదయం పఠాన్‌బస్తీ పరిధిలో హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు డ్రైనేజ్ పైప్?లైన్ పనులకు శంకుస్థాపన జరిగింది. ఏక్ మినార్ మసీదు సమీపంలోని ఆమిర్ గరీబ్ కిరాణా స్టోర్ నుంచి బంధన్ ఫంక్షన్ హాల్ వరకు రూ.22 లక్షల 75 వేల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులను ఎమ్మెల్యే ముఠా గోపాల్, స్థానిక కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణే తన రాజకీయ జీవిత లక్ష్యమని తెలిపారు. పరిశుభ్ర వాతావరణం ఉంటేనే కుటుంబాల భవిష్యత్ ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్?ఎస్ యువ నాయకులు ముఠా జయసింహ, హరిబాబు యాదవ్, కొండ శ్రీధర్ రెడ్డి, దీన్ దయాల్ రెడ్డి, మీడియా ఇన్?చార్జ్ ముచ్చ కుర్తి ప్రభాకర్, శివ ముదిరాజ్, ప్రశాంత్, శ్రీధర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు. డ్రైనేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ఈ పనులు దోహద పడతాయని నేతలు తెలిపారు.

వాహనదారులు హెల్మెట్లు ధరించాలి

విశ్వంభర, సిద్దిపేట:

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు, సీట్ బెల్ట్ లు ధరించాలని వన్ టౌన్ సీఐ వాసుదేవరావు, ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శంకర్ నారాయణ అన్నారు. లైసెన్స్ ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని వీలైనం తవరకు రాత్రి ప్రయాణాలు తగ్గించుకోవాలి సూచించారు. సీపీ రష్మీ పెరుమాల్ ఆదేశాల మేరకుజిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తాలో సోమవారం అరైవ్-అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐలు మాట్లాడుతూ ముస్తాబాద్, టూ టౌన్ పరిధిలోని కుంకుమ మిల్లు చౌరస్తాల్లో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లోబీమ్, హైబీమ్ లైట్ల వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు. పలువురు ప్రమాద బాధితులు తమ ఇబ్బందులను, బాధలను పంచుకున్నారు. అనంతరం అందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో దాదాపు వంద మంది వాహన దారులు, ట్రాఫిక్, వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సురక్షిత గమ్యం అందరి బాధ్యత:ఎస్సై

విశ్వంభర,నెల్లికుదురు: సురక్షితంగా గమ్యం చేరుకోవడంలో అందరూ బాధ్యత వహించాలని ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు. ఈక్రమంలో అరైవ్అలైవ్ నినాదంప్రాధాన్యత సంతరించుకుం దన్నారు. నెల్లికుదురు జిజేసి లో పోలీస్ శాఖ,ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. దీనికి ఎస్సై రమేష్ బాబు హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదా లకు ప్రధాన కారణం మద్యం సేవించి వాహనం నడపడమేనని, ఇది కుటుంబాలను విచ్ఛి న్నం చేసే ప్రమాదకరమైన అలవాటన్నారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియో గం, అతివేగం, ట్రాఫిక్ సిగ్నల్స్ ఉల్లంఘన వంటి అంశాలు ప్రమాదాలకు దారితీస్తాయని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్,ఎన్ఎస్ఎస్ మర్సకట్ల అనిల్ కుమార్, అధ్యాపకులు ప్రకాష్ బాబు, కవిరాజ్, నాగేశ్వరావు, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, బాబు, సతీష్ అధ్యాపకేతర బృందం లక్ష్మణ్ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.